క్లుప్తంగా

అర్హులందరికీ దళితబంధు ఇవ్వాలి

ఆర్మూర్‌టౌన్: అర్హులందరికీ దళితబంధు పథకం వర్తింపజేయాలని బీజేపీ దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం చొరవ చూపేలా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా దళిత మోర్చ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రాం అందజేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్దోళ్ల గంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, నాయకులు పైడి రాకేష్ రెడ్డి, రాజు, శ్రీనివాస్ రెడ్డి, జెస్సు అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ఫారెస్టు అధికారులకు రక్షణ కల్పించాలి

డొంకేశ్వర్: ఫారెస్టు అధికారులు, సిబ్బందికి పోలీసు రక్షణ కల్పించాలని తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె. సుధాకర్ కోరారు. పోడు పట్టాల పంపిణీ నేపథ్యంలో కొంతమందికి పట్టాలివ్వ లేదని గిరిజనులు ఫారెస్టు సిబ్బందిపై దాడులు చేస్తున్నారని పేర్కొన్నారు.

మంత్రి పరామర్శ

బాల్కొండ: బాల్కొండ, మెండోరా మండలాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన బీఆర్ఎస్ నాయకుల కుటుంబ సభ్యులను శుక్రవారం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ అధ్యక్షులు బద్దం ప్రవీణ్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి ఉన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

ఆర్మూర్‌టౌన్: గర్భిణీలు తప్పనిసరిగా పౌష్టికహారం తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి సుదర్శనం సూచించారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో శుక్రవారం నిర్వహించిన ఆరోగ్య మేళాలో ఆయన గర్భిణులకు పౌష్టికహార కిట్లను అందజేశారు. అనంతరం ఆస్పత్రిలోని పలు వార్డుల ను పరిశీలించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ నాగరాజు పాల్గొన్నారు.

కార్మిక గర్జన పోస్టర్ల ఆవిష్కరణ

బోధన్: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌తో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆగస్టు 4న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న కార్మిక గర్జన సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను శుక్రవారం మున్సిపల్ వాటర్ ఫిల్టర్ బెడ్ ఆవరణలో ఆవిష్కరించారు. తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేష్, నాయకులు మక్కయ్య, సురేష్, నారాయణ, జ్ఞానేశ్వర్, రాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉచితంగా వైద్య పరీక్షలు

బోధన్/బోధన్‌టౌన్: ఆచన్‌పల్లి గ్రీన్ ల్యాండ్స్ సొసైటీ, హైదరాబాద్‌లోని వెల్‌నెస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఆచన్‌పల్లిలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఏసీపీ కిరణ్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన పరీక్షలు చేయించుకున్నారు. సీనియర్ న్యాయవాది నరసింహారెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రవికిరన్, ఆస్పత్రి జనరల్ మేనేజర్ మిర్జా, వైద్యులు మల్లెష్, సంతోష్, నవత, సొసైటీ ప్రతినిధులు నగేష్‌బాబు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్‌రావ్, నాయిని కృష్ణ, రవికుమార్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ దంపతులకు సన్మానం



బోధన్: బోధన్‌కు చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320 డి. డిస్ట్రిక్ గవర్నర్ లక్ష్మీ బసవేశ్వర్ రావు యూఎస్ఏ బోస్టన్‌లో ఇంటర్నేషనల్ గవర్నర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి తిరిగి వచ్చిన సందర్భంగా శుక్రవారం వారిని లయన్స్ క్లబ్ ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు వై. శ్రీనివాస్ రావు, కొడాలి కిషోర్, సూర్యనారాయణ, విష్ణువర్ధన్ రెడ్డి, సాలమన్, శ్యామ్ సుందర్ పహాడ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆర్మూర్‌టౌన్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డీటీహెచ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బాలయ్య, ఆర్. రాజన్న డిమాండ్ చేశారు.

బషీరాబాద్‌లో గల్ఫ్ సర్వే

కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్‌లో శుక్రవారం అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు ఇంటింటికీ వెళ్లి గల్ఫ్‌కు వెళ్లిన వారి వివరాలను సేకరించారు. వారి వెంట సర్పంచ్ అశోక్ తో పాటు పలువురు స్థానికులు ఉన్నారు.

స్పాట్ అడ్మిషన్లు

నవీపేట: నవీపేట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో ప్రవేశానికి శనివారం స్పాట్ అడ్మిషన్ల కోసం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాగ లత తెలిపారు. అర్హులైన బాలికలు తగిన విద్యార్హతలు, కుల, ఆదాయ సర్టిఫికెట్లతో నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్‌లో ఉన్న కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్‌లో ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సయ్యద్ హైదర్ తెలిపారు. ఇంటర్‌లో ఎంపీసీ, బీపీసీతో పాటు ఐదు నుంచి తొమ్మిదో తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు.

గదులు రెండు.. తరగతులు ఐదు

- తరచూ సెలవుల్లో ఉపాధ్యాయులు
- సరైన విద్యను నోచుకోని విద్యార్థులు
- నూత్‌పల్లి ప్రాథమిక పాఠశాల నిర్వహణ అస్తవ్యస్తం



తోటి విద్యార్థులతో అక్షరాలు పలికిస్తున్న విద్యార్థి



పాఠశాల హెచ్ఎం గదిలో కూర్చున్న మూడు తరగతులకు చెందిన విద్యార్థులు

డొంకేశ్వర్: ప్రభుత్వ పాఠశాలల్లో తరగతికో గదిని నిర్మించి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ప్రభుత్వం చెప్తోంది. కానీ, ఉపాధ్యాయులు ఒకరివెంట ఒకరు సెలవు పెట్టడంతో విద్యార్థులు సరైన విద్యకు నోచుకోవడం లేదు. ఉన్న ఒకరిద్దరు టీచర్లే అన్ని తరగతులను కలగలిపి అసౌకర్యంగా ఉన్న గదుల్లో అరకొర పాఠాలు చెప్తున్నారు. డొంకేశ్వర్ మండలం నూత్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న పరిస్థితి ఇది. ఇక్కడ ఒకటి నుంచి ఐదు తరగతులు నిర్వహిస్తుండగా, పాఠశాలకు మూడు తరగతి గదులున్నాయి. ఒక వంట గది కూడా ఉంది. ఒక తరగతి గదిని స్టోర్‌రూమ్‌గా మార్చి తాళం వేసి ఉంచారు. ప్రస్తుతం రెండు గదుల్లోనే ఐదు తరగతుల విద్యార్థులను కూర్చోబెడుతున్నారు. తద్వారా తాము ఎన్నో తరగతో కూడా విద్యార్థులకు అర్థం కాని పరిస్థితి నెలకొంది. అయితే, ముగ్గురు టీచర్లు ఇక్కడ పని చేస్తుండగా, తరచుగా వ్యక్తిగత సెలవుల్లో వెళ్తున్నారు. దీంతో నిత్యం ఒకరిద్దరు టీచర్లే పాఠశాలను నెట్టుకు రావాల్సి వస్తోంది. ఐదు తరగతులను నిర్వహించి పాఠాలు చెప్పడం వారికి కూడా సాధ్యం కావడం లేదు. ఒక తరగతి గదిలో పాఠాలు చెప్పి మరో తరగతికి వెళ్లాలంటే విద్యార్థుల సహాయం తీసుకోవాల్సి వస్తుంది. అదే విధంగా విద్యార్థుల సంఖ్య కూడా క్రమంగా తగ్గుతోంది. గతేడాది ఐదు తరగతులు కలిపి 67 మంది ఉంటే, ఇప్పుడు 55కు చేరింది. ఈ విషయంపై పాఠశాల ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ రాంరెడ్డిని వివరణ కోరగా అత్యవసర పనులు ఉన్నప్పుడు ఉపాధ్యాయులు సెలవులో వెళ్తున్నారని, ఆ సమయంలో అందుబాటులో ఉన్న టీచర్లను సర్దుబాటు చేసుకుని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తరగతులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

తీగలు వేలాడుతున్నా పట్టించుకోరా?



బాల్కొండ సబ్ స్టేషన్‌లో ట్రాన్స్‌కో అధికారులతో రైతుల వాగ్వాదం

బాల్కొండ: వ్యవసాయ క్షేత్రాల్లో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నా పట్టించుకోవడం లేదని రైతులు శుక్రవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌కు వచ్చి ట్రాన్స్‌కో అధికారులతో వాగ్వివాదానికి దిగారు. పొలం గట్లపై నుంచి వెళ్తుంటే విద్యుత్తు తీగలు తగిలే ఎత్తులో ఉన్నాయని, సరిచేయాలని పలుమార్లు సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదని ఏఈ శ్రీనివాస్‌ను ప్రశ్నించారు. ఏరియాకు ఒక 100 కేవీ విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని కోరారు.

తప్పుడు నివేదికలపై ఆగ్రహం



మాట్లాడుతున్న ఏపీడీ సంజీవ్

వర్ని: ఉపాధి హామీ పథకం ప్రజా వేదికలో తప్పుడు నివేదికలు సమర్పించిన ఉపాధి హామీ ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్లపై అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సంజీవ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉపాధి హామీ సామాజిక తనిఖీని మండల కేంద్రంలో ఎంపీపీ పిట్ల ఉమ అధ్యక్షతన నిర్వహించారు. ఉపాధి హామీ ఎపిఓ సురేష్, టెక్నికల్ అసిస్టెంట్ అంబర్ సింగ్‌లు గ్రామ సభలో ఒక రకమైన నివేదిక మండల సామాజిక తనిఖీలో మరో రకమైన నివేదిక, సమాధానాలు ఇవ్వడం పట్ల ఏపిడి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోస్రా మండల పరిధిలోని గోవూరు, చింతకుంట, తిమ్మాపూర్ చే నెంబర్ తండా, మోస్ర గ్రామాలలో పనిచేయని కూలీలకు కూడా బిల్లులు చెల్లించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పని వివరాలు వర్క్ ఫైల్ ఫోటోలు తనిఖీ సిబ్బందికి సమర్పించకపోవడం పట్ల అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో కూలీలందరికీ వంద శాతం పని కల్పించాలని సూచించారు. జెడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, సర్పంచులు భూమన్న, మేనీబాయి, డీవీవో నారాయణ, ఎస్ఆర్‌పీ అశోక్, ఎంపీవో రఫీ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత



సమస్యలు తెలుసుకుంటున్న జీవన్‌రెడ్డి

ఆర్మూర్: ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తానని ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆర్మూర్ పట్టణం 27వ వార్డు రాజారాం నగర్‌లో నమస్తే నవనాథపురం కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించారు. ఆర్మూర్ పట్టణంలోని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. అనంతరం మహాలక్ష్మీ కాలనీలో జెనివా ఆస్పత్రిలో శ్రేయ ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించారు. అంతకుముందు అకాంపూర్‌లోని నివాసంలో మామిడిపల్లిలోని వడ్డెర, నాయి, బ్రాహ్మణ సంఘం సభ్యులు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత, వైస్ చైర్మన్ మున్ను, ప్రముఖ వైద్యులు మధుశేఖర్, అశోక్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్ పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



బోధన్: పట్టణంలో 19న లయన్స్ కంటి ఆస్పత్రి ఆవరణలో నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి ఉచిత మెగా వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే షకీల్ సతీమణి, ఆయేషా వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆయేషా ఫాతిమా కోరారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగే వైద్య శిబిరంలో హైదరాబాద్, నిజామాబాద్, బోధన్‌కు చెందిన ప్రముఖ వైద్యులు చికిత్స అందిస్తారని తెలిపారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందిస్తారని పేర్కొన్నారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ వీఆర్ దేశాయ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి నిధులు



మాట్లాడుతున్న పోచారం సురేందర్ రెడ్డి

రుద్రూర్: రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తోందని బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పోచారం సురేందర్ రెడ్డి అన్నారు. రుద్రూర్ జవహర్‌నగర్ కాలనీ ఐపీసీ చర్చి 17వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలు, ప్రార్థన మందిరాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్టు పేర్కొన్నారు. జెడ్పీటీసీ నరోజి గంగారాం, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, టీఆర్ఎస్ అధ్యక్షుడు తోట్ల గంగారాం, అక్కపల్లి నాగేందర్, గొర్ల కిశోర్, ఐపీసీ చర్చి సంఘాల అధ్యక్షుడు అరుణ్, జిల్లా ఉపాధ్యక్షుడు అమోస్, థామస్, వినయ్ ప్రసాద్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ

మండల కేంద్రమైన రుద్రూర్‌లో పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి జెడ్పీటీసీ నారోజి గంగారం, మాజీ విండో చైర్మన్ పత్తి రాములతో కలిసి బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి సురేందర్ రెడ్డి భూమి పూజ చేశారు. కమ్యూనిటీ హాల్ కోసం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి రూ.10 లక్షలు మంజూరు చేశారని వెల్లడించారు.

ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న పెద్దోళ్ల గంగారెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయం కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్దోళ్ల గంగా రెడ్డి సూచించారు. పెర్కిట్‌లో శుక్రవారం నిర్వహించిన పట్టణ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభేదాలను పక్కన పెట్టి అందరు కలిసిమెలసి పార్టీ విజయానికి సైనికునిలా పని చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పైడి రాకేష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నర్సింహ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జెస్సు అనిల్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూతుల శ్రీనివాస్ రెడ్డి, ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, పోల్కం వేణు, తూర్పు రాజు, మందుల బాలు, పులి యుగందర్, తిరుపతి నాయక్ పాల్గొన్నారు.

విద్యుత్ కోతపై సబ్‌స్టేషన్ ముట్టడి



మాక్లూర్: విద్యుత్ కోతలను నిరసిస్తూ శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవిప్రకాష్ ఆధ్వర్యలో స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవటం సిగ్గుచేటన్నారు. అనంతరం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కాపర్తి రాజేశ్వర్, వెంకటేశ్వర్‌రావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడి



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంతో పాటు మచ్చర్ల, దేగాం గ్రామాల్లో సాగు చేస్తున్న పంటలను ఏవో హరికృష్ణ పరిశీలించారు. చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన రైతులకు వివరించారు. జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. మచ్చర్ల గ్రామంలో రైతులు పొలాలను దున్నేందుకు కేజ్ వీల్ ట్రాక్టర్లను ప్రత్యేకంగా తయారు చేయించిన ట్రాలీలలో వ్యవసాయ క్షేత్రాలకు తరలించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు గంజి నర్సయ్య, గడ్డం గంగా రెడ్డి, క్లోలం మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



కమ్మర్‌పల్లి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చౌట్‌పల్లి పీహెచ్‌సీ డాక్టర్ సుప్రియ సూచించారు. శుక్రవారం మండలంలోని హాసకొత్తూర్‌లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం సందర్భంగా ఇంటింటికీ వెళ్లి పరిసరాలు, నీటి నిల్వ ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. అక్కడక్కడ తొట్టి, టైర్లు, కూలర్లు తదితర వాటిలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జ్వరం వస్తే వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్య విస్తీర్ణ అధికారి సత్యనారాయణ, ఏఎస్ఎం మమత పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరా ఏదీ?



ఆర్మూర్‌టౌన్: ఉచిత విద్యుత్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాటలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించి ప్రచారం చేయడం సిగ్గు చేటని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాయిబాబాగౌడ్ ధ్వజమెత్తారు. ఆర్మూర్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. నాయకులు కొల వెంకటేష్, మీర్ మాజీద్, జిమ్మిరవి, బట్టు శంకర్, మీసాల రవి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

ఘనంగా బోనాల పండుగ



నందిపేట్: మండల కేంద్రమైన నందిపేట్ శ్రీ గీతా కాన్వెంట్ హైస్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం బోనాల సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పిల్లలు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తులతో పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కానూరి గంగాసాగర్, డైరెక్టర్ కానూరి శోభ, ప్రధానోపాధ్యాయులు గంగా భూషణ్ పాల్గొన్నారు.

సాలూరలో..



బోధన్: సాలూర మండల కేంద్రంలోని వాగ్దేవి స్కూల్‌లో బోనాల పండుగ నిర్వహించారు. విద్యార్థినులు బోనాలు ఎత్తుకొని స్కూలు ప్రాంగణంలోని మైసమ్మ తల్లికి సమర్పించుకున్నారు. స్కూల్ హెచ్‌ఎం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చందూర్‌లో..



వర్ని: మండల కేంద్రమైన చందూర్ రామాలయం నుంచి మహిళలు బోనాలతో ర్యాలీగా వెళ్లి మహాలక్ష్మి అమ్మవారి సమర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అంబర్ సింగ్, ఎంపీపీ లావణ్య రామ్‌రెడ్డి, సర్పంచ్ సాయిరెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు ప్యారం అశోక్, ఆలయ కమిటీ అధ్యక్షుడు నర్సారెడ్డి పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన



రుద్రూర్: మండల కేంద్రంలోని మహాలక్ష్మి దేవి ఆలయంలో బలిపీఠము, పులి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని బోధన్ ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వర రావు దేశాయ్ దంపతుల ఆధ్వరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో హోమం నిర్వహించారు. కార్యక్రమంలో విండో చైర్మన్ బద్దం సంజీవరెడ్డి, మాజీ విండో చైర్మన్ పత్తి రాము, చిదుర మహిపాల్, శ్రీధర్ గౌడ్, రాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణపై అవగాహన



మాట్లాడుతున్న డాక్టర్ వినయ్‌కుమార్

రెంజల్: నులి పురుగుల నివారణ, రక్త హీనత నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ వినయ్‌కుమార్ సూచించారు. స్థానిక రైతు వేదికలో శుక్రవారం వైద్య సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలకు నిర్వహించిన అవగాహన సమావేశంలో డాక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా రెండేళ్ల వయస్సు పిల్లలకు సగం 200 ఎంజీ మాత్ర, ఆపై వయస్సున్న వారికి ఆల్‌బెండజోల్ మాత్రలను వేయాలన్నారు. భోజనం చేసిన తర్వాత ఉపాధ్యాయుల సమక్షంలో మాత్రలు అందించాలని సూచించారు. పిల్లల్లోని రక్త హీనతను నివారించేందుకు ఉపయోగపడే మాత్రల పంపిణీ పట్ల నిర్లక్ష్యం చేయవద్దన్నారు. సమావేశంలో ఆరోగ్య విస్తరణ అధికారులు శ్రావణ్‌కుమార్, రవీందర్, మాలాన్‌బీ, రాణీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీలారాణి పాల్గొన్నారు.

లైసెన్స్‌లు పునరుద్ధరించాలి



బాల్కొండ: గీత పారిశ్రామిక సహకర సంఘం లైసెన్సులు పురుద్ధరించాలని మండల గౌడ సంఘ సభ్యులు శుక్రవారం ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను హైదరాబాద్‌లో కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగాగౌడ్, ప్రసాద్ గౌడ్, నారాగౌడ్, సంజీవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు కోసం కొనసాగుతున్న రైతుల దీక్షలు



రెంజల్: మండల కేంద్రం నుంచి ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి వరకు రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరైనా పనుల్లో జాప్యంపై రెడ్డికా సంఘం సభ్యులు, రైతులు చేస్తున్న రిలే దీక్షలు శుక్రవారం నాటికి 17వ రోజుకు చేరుకున్నాయి. ఎనిమిదేళ్లయినా రోడ్డు పనులు పూర్తి చేయకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రెడ్డికా సంఘం సభ్యులు గాండ్ల సాయన్న, చుంచు సాయరెడ్డి, దేశ్‌పేట్ పోశెట్టి, శిక్కెళ్ల గంగారాం, జంలం రవి, సీపీ రాజు, సింగ అబ్బయ్య, గుమ్ముల ఈరన్న, రైతులు కటికెల శ్రీనివాస్, చుక్కరాజుగౌడ్, నర్సయ్య, ఒడ్డెన్న పాల్గొన్నారు.

సమ్మె నిర్వీర్యం చేస్తే ఊరుకోం



నవీపేటలో పోలీసులతో వాగ్వాదం చేస్తున్న పంచాయతీ కార్మికులు

నవీపేట: ఉద్యోగ భద్రత కల్పించాలనే తదితర డిమాండ్లతో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తే ఊరుకోమని కార్మికులు హెచ్చరించారు. నవీపేటలో పారిశుధ్య పనులను కూలీలతో చేయించేందుకు డీఎల్‌పీవో నాగరాజు ప్రయత్నించగా కార్మికులు అడ్డుకున్నారు. అధికారులు సిద్ధమయ్యారు. వారికి మద్దతుగా వచ్చిన సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అధికారులను నిలదీశారు. సీఐ రాజారెడ్డి కార్మికులకు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ససేమిరా అన్నారు. కార్మికులు పట్టువిడవక పోవడంతో డీఎల్‌పీవో, సీఐతో పాటు ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, ఎంపీవో రామకృష్ణ అక్కడి నుంచి వెనుదిరిగి వెళ్లారు.

రుద్రూర్: కోటగిరిలో కార్మికులు చేస్తున్న సమ్మెకు సీపీఐ మండల కార్యదర్శి ఎ. విఠల్ గౌడ్ మద్దతు తెలిపారు. కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఎల్‌వోసీ అందజేత

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం పిప్రి గ్రామానికి చెందిన చేర్యాల రాము వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్ పథకం కింద ఎమ్మెల్యే జీవన్ రెడ్డి రూ.2.50 లక్షల ఎల్‌వోసీని అందజేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు..

రెంజల్: మండలంలోని దూపల్లి, కందకుర్తి గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సర్పంచ్‌లు సాయరెడ్డి, ఖలీంబేగ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ తెచ్చుకోవాలంటే ఇబ్బందులు

నవీపేట: శాఖాపూర్ గ్రామస్తులు రేషన్ సరుకుల కోసం రెండు కిలోమీటర్లు వెళ్లి సమీప గ్రామం నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని, ఎమ్మెల్యే షకీల్ కనీస సౌకర్యాలు కల్పించక పోవడం శోచనీయం అని బీఎల్‌ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ విమర్శించారు. లింగాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పేర్కొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

మాక్లూర్: సబ్ స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్న కారణంగా శనివారం మాక్లూర్, నందిపేట్, డొంకేశ్వర్ మండలాల పరిధిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎం. అశోక్ కోరారు.

కాంగ్రెస్ కమిటీ నియామకం

నందిపేట్: డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ కమిటీని నియమించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్ వెల్లడించారు. మండల ప్రధాన కార్యదర్శులుగా పది మంది, మండల ఉపాధ్యక్షులుగా ఆరుగురు, కోశాధికారిగా ఒకరిని ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం వారికి నియామకపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వై.ఎస్. గంగాధర్, దేవదాస్ గౌడ్, నడిగూడ భూమన్న, దమ్మాయి శీను, ఇసుబ్, నాగేష్, కమశంకర్, షేక్ ఫరీద్, వీరాజీ నాగరాజ్, ఎర్రం పవన్, ఎర్రం కిరణ్ పాల్గొన్నారు.

తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 -	ఇన్‌సీడియోస్ - (తెలుగు) - 10.10, 04.10, 10.10 మిషన్ ఇంపాజిబుల్ (ఇంగ్లీష్)-12.40 6.40
స్క్రీన్-2 -	సామజవరగమన(తెలుగు)-10.00 1.00 4.00 7.00 10.00
స్క్రీన్-3 -	రంగబలి (తెలుగు) 10.40, 1.35 7.25 10.20, స్పై(తెలుగు)-4.30
స్క్రీన్-4 -	మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) - 11.00, 2.30, 6.00 9.30